క్లుప్తంగా

నగరంలో ఫుట్ పెట్రోలింగ్



ఖలీల్‌వాడి: గణేశ్ ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లపై సీపీ సాయి చైతన్య ఫుట్ వాకింగ్(పెట్రోలింగ్) మంగళవారం నిర్వహించారు. ప్రధాన వినాయక మండపాలు, ప్రధాన రహదారులు, చౌరస్తాల వద్ద సీపీ స్వయంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని సీపీ సూచించారు. నగరంలోని నెహ్రూ పార్క్, పెద్ద పోస్టాఫీస్, లక్ష్మి మెడికల్, పెద్ద బజార్, ఆర్ఆర్ చౌరస్తా, వినాయకుల బావి, వీక్లీ మార్కెట్, పోచమ్మ గల్లీ, రవితేజ గణేశ్ మండపం, పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఏసీపీ మస్తాన్ అలీ, టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, సిబ్బంది ఉన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ

సిరికొండ: మండలంలోని గడ్కోల్, ముషీర్‌నగర్ గ్రామాల్లో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ లింబాద్రి, సంపత్ రెడ్డి, భానుచందర్, రాజేందర్, అఖిల్, గవాస్కర్, సుమన్, శ్రీనివాస్, గంగారెడ్డి, సంతోష్ నాయక్, గురిజల నరేశ్, మోహన్, జగన్ నాయక్, గజన్‌లాల్, కిశోర్‌గౌడ్, తిరుపతి, ఉమ్లా తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు..

సిరికొండ: మండలంలోని న్యావనంది, తూంపల్లి, పెద్దవాల్గోట్, పోత్నూర్ గ్రామాల్లో బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్, లక్ష్మణ్, మాజీ సర్పంచ్ దేవరాజు, లక్ష్మణ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, నర్సారెడ్డి, రాంరెడ్డి, లియాఖత్ అలీ, రమేశ్, గంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్‌లో విద్యుత్ ప్రమాదానికి గురైన కాంగ్రెస్ కార్యకర్త రాంసింగ్‌ను డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి పరామర్శించారు. ఏఎంసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, సంతోష్‌నాయక్, మోహన్‌నాయక్, గజన్‌లాల్, జగన్, నరేష్, ఉమ్లా, రాజు, రాములు, తార తదితరులు ఉన్నారు.

29న ఉద్యోగమేళా

నిజామాబాద్ అర్బన్: ఇటీవల ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు హెచ్‌సీఎల్ టెక్‌బీ సంస్థ, ఇంటర్మీడియెట్ విద్య ఆధ్వర్యంలో 29న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు డీఐఈవో తిరుమలపుడి రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగమేళాలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, వొకేషనల్ కంప్యూటర్ సైన్స్ చేసిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. 29న ఉదయం 10 గంటలకు వర్ని రోడ్‌లోని వెంకటేశ్వర కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో హాజరుకావాలన్నారు. వివరాలకు 8074065803, 7981834205 నెంబర్లను సంప్రదించాలన్నారు.

బైరాపూర్‌లో ఘనంగా తీజ్

మోపాల్: మండలంలోని బైరాపూర్ జీపీ పరిధిలోని నాలుగు తండాల్లో మంగళవారం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్, జగదాంబ మాతా ఆలయాల్లో పూజలు చేసి, బోగ్‌భండార్ చేపట్టారు.

ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రూ.వేయి కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు విరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. సమావేశంలో రెహమాన్, రఘురాం, భరత్, సంజీవ్, చందు, సాయి, అజయ్, భార్గవి, మోక్షిత్, భీమేశ్, ప్రభాస్, పీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

ఇందల్వాయి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. ఇందల్వాయి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సంబారు మోహన్, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య, నాయకులు రఘు, పాశం కుమార్, చింతల దాసు, మల్లాపూర్ రాము, పులి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ధర్పల్లి: మండలంలోని హోన్నాజీపేట్‌కు చెందిన చేపల నర్సయ్య ఇటీవల మృతి చెందడంతో ధర్మపురి అర్వింద్ ఫౌండేషన్ ద్వారా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ బాధిత కుటుంబానికి రూ. లక్ష చెక్కును మంగళవారం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, జిల్లా నాయకుడు ప్రదీప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కాలుష్య రహిత సమాజాన్ని అందిద్దాం

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా
- జిల్లా కేంద్రంలో మట్టి గణపతుల పంపిణీ



జిల్లా కేంద్రంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ రూరల్ : మట్టితో తయారు చేసిన గణనాథులనే పూజిద్దామని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ధన్‌పాల్ లక్ష్మీబాయి – విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ఆకృతి షాపింగ్ మాల్ ఎదుట మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదిహేనేళ్ల నుంచి ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ఇందూరు వాసులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ కాలనీలో..

నిజామాబాద్ నాగారం : నగరంలోని కేసీఆర్ కాలనీలో వినాయచవితిని పురస్కరించుకొని సాయిహనుమాన్ ఆలయం వద్ద డాక్టర్ పడకంటి రాము, కుమారుడు ఆదిత్య, మిత్రులు కలిసి మట్టి గణపతులను కాలనీవాసులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చంద్రమౌళి, వివేకానందరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ : మండల కేంద్రంలో కిడ్స్‌పార్క్ పాఠశాల ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్, హెచ్‌ఎం ఆసిఫ్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, సంతోష్‌నాయక్, ఆసిఫ్, శోభన్, దిగంబర్, ప్రేమ్, మోజీరాం, కిశోర్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సిరికొండలో.. విద్యార్థులు

సమాజ దిక్సూచి.. సాహిత్యం

నిజామాబాద్ అర్బన్: సాహిత్యం సమాజానికి దిక్సూచి వంటిదని, తెలుగు విభాగంలో కొరవి గోపరాజు చేసిన సాహిత్య కృషి ఎంతో అభినందనీయమని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అవధాన ప్రక్రియ పరిచయం అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. విద్యార్థులు తమ సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, తెలుగు విభాగాధిపతి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, ఐక్యూ ఏసీ కో–ఆర్డినేట ర్ రాజేశ్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి వినయ్ కుమార్, అకాడమిక్ కో–ఆర్డినేటర్ నహీద బేగం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి

గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

- నుడా చైర్మన్ కేశ వేణు



సమావేశంలో మాట్లాడుతున్న నుడా చైర్మన్ కేశ వేణు

నిజామాబాద్ సిటీ: వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోందని నుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ.. గతంలో లేని విధంగా ఈసారి సీఎం రేవంత్‌రెడ్డి గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించడం శుభపరిణామమన్నారు. మండపాల నిర్వాహకులు వారి వివరాలు అందించి ఉచిత విద్యుత్ పొందాలన్నారు. మండపాల వద్ద డీజేలను నిషేధించిన నేపథ్యంలో పోలీసు శాఖకు సహకరించాలన్నారు.

మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు ఐఐటీ, మెడిసిన్ కోర్సుల్లో ప్రవేశానికి త్వరలోనే ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ తెలిపారు. జిల్లాలోని పేద ముస్లిం విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు సయ్యద్ ఖైజర్ మాట్లాడుతూ క్రీడలు, ఇతర రంగాల నుంచి ప్రముఖ శిక్షకులు వచ్చి ఇందూరు యువకులకు శిక్షణలో తర్ఫీదునివ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్‌గౌడ్, రత్నాకర్, రామర్తి గోపి, సుభాష్ జాదవ్, మల్యాల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు



ఖలీల్‌వాడి: నగరంలోని రైల్వే ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్ పోలీసులు మంగళవారం శ్రమదానం చేశారు. ఇటీవల ఈ ప్రాంతంలో కేబుల్ ఆపరేటర్లు ఈ ప్రాంతంలో గుంతలు తవ్వి అలాగే వదిలేశారు. దీంతో వాహనదారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు శ్రమదానం చేశారు. రోడ్డుపై ఉన్న మట్టిని, రాళ్లను తొలగించారు. శ్రమదానంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ కేశవులు, కిరణ్, రాజసాగర్, గోపాల్, దినేశ్ మట్టి, రాళ్లను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చేశారు. ట్రాఫిక్ పోలీసు పనితీరుపై నగర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో పార్కింగ్ సౌకర్యం



ఖలీల్‌వాడి: నగరంలోని ఖలీల్‌వాడిలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. మంగళవారం నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఏసీపీ మస్తాన్ అలీ, ట్రాఫిక్ సీఐ ప్రసాద్ వాహనాల పార్కింగ్ కోసం మున్సిపల్ సిబ్బంది సహకారంతో హద్దులను నిర్ణయించారు. ఖలీల్‌వాడికి వచ్చే వాహనదారులకు ఈ పార్కింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని సీఐ ప్రసాద్ తెలిపారు. ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ప్రాంతంలోనే వాహనాలను పార్కింగ్ చేయాల్సి ఉంటుందన్నారు.

నానో యూరియాతోనే అధిక దిగుబడులు

- ఇఫ్కో జాతీయ డైరెక్టర్ మార గంగారెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న మార గంగారెడ్డి

జక్రాన్‌పల్లి : నానో యూరియాతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఇఫ్కో జాతీయ డైరెక్టర్ మార గంగారెడ్డి అన్నారు. మంగళవారం జక్రాన్‌పల్లి మండలంలోని కలిగోట్ రైతు వేదికలో ఇఫ్కో నానో యూరియాపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా డీఏపీ యూరియాను అధికంగా వినియోగిస్తున్నారని అన్నారు. దీని వల్ల నేల భూసారం దెబ్బ తింటుందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఇఫ్కో నానో యూరియాను వాడితే తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట దిగుబడి వస్తుందన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఇఫ్కో సంస్థ ఎల్లప్పుడు రైతులను శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, ఏవో దేవిక, కొలిప్యాక్ సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్, మాజీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మద్దుల రమేశ్, ఇఫ్కో రాష్ట్ర మేనేజర్ కృపా శంకర్, రైతులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 30లోగా దాఖలు చేయాలి



నిజామాబాద్ నాగారం: ఆదాయపు పన్ను మినహాయింపులకు సంబంధించి ఫారం 10ఏ, బీను సెప్టెంబర్ 30లోపు దాఖలు చేయాలని ఆదాయపు పన్ను శాఖ అధికారి విజయ్ కుమార్ సాహు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని టాక్స్ బార్ భవన్‌లో ఆదాయపు పన్ను చట్టాలపై మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆదాయ పన్ను సంచాలకులు బాలకృష్ణ, అదనపు సంచాలకులు సుమిత ఆదేశాల మేరకు ఆదాయ పన్ను చట్టాలు, నూతన సవరణలు, మినహాయింపులపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు రామనాథ్‌రెడ్డి, జగదీశ్ ప్రసాద్ మీనా, సీఏలు, స్వచ్ఛంద సంస్థల, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నాగారం మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ

నిజామాబాద్ అర్బన్: నగరంలోని నాగారంలో ఉన్న ప్రభుత్వ బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలను కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. కళాశాలలో స్టడీ అవర్స్ కొనసాగుతుండగా పాఠశాల విద్యార్థులకు మాత్రం స్టడీ అవర్స్ నిర్వహించని విషయాన్ని గమనించిన కలెక్టర్ పాఠశాల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్ అపరిశుభ్రంగా ఉండడంపై సిబ్బందిని మందలించారు. మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయకర్త బషీర్‌కు అక్కడి నుండే ఫోన్ చేసి రెసిడెన్షియల్ స్కూల్ నిర్వహణ సక్రమంగా లేదని, పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరి, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు.

డంపింగ్ యార్డు పరిశీలన



మోపాల్: మండలంలోని మంచిప్పలో ఉన్న డంపింగ్ యార్డును ట్రెయినీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ మంగళవారం పరిశీలించారు. నిజామాబాద్ నగర ప్రజలకు తాగునీరు అందించే మంచిప్ప పెద్ద చెరువులోకి డంపింగ్ యార్డు నుంచి మురుగు నీరు, చెత్తా చెదారం వెళ్లి కలుషితమవుతున్నాయని, ఆలయాలకు వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ట్రెయినీ కలెక్టర్ డంపింగ్ యార్డు, కంపోస్ట్ షెడ్డు, పెద్ద చెరువును పరిశీలించి పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌కుమార్ వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మట్టి గణపతులపై అవగాహన



మట్టిగణపతులతో దమ్మన్నపేట్ విద్యార్థులు



జక్రాన్‌పల్లి మండలం చింతలూర్‌లో..

నిజామాబాద్ రూరల్/ ధర్పల్లి/ జక్రాన్‌పల్లి: ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని పలువురు ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు అన్నారు. గుండారం ఉన్నత పాఠశాలలో మంగళవారం మట్టి గణపతులపై అవగాహన కల్పించారు. నగరంలోని రామకృష్ణ పాఠశాలలో విద్యార్థులు మట్టితో వినాయకుని ప్రతిమలను తయారు చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ విద్యాలయ కరస్పాండెంట్ శశిరేఖ శ్రీనివాస్, హెచ్‌ఎం సముద్రాల మధు మాధురి, విద్యార్థులు పాల్గొన్నారు. నగరంలోని జీపీఎస్ కోటగల్లి శంకర్ భవన్ పాఠశాలలో విద్యార్థులు మట్టితో గణపతులను తయారు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు దయానంద్, మమత, నందిని, సౌందర్య, ముకుందు, విద్యార్థులు పాల్గొన్నారు. ధర్పల్లి మండలంలోని దమన్నపేట్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రాజారెడ్డి, రాంచందర్, అజయ్ కుమార్, రమణ, రాజేశ్వర్, అనురాధ పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని చింతలూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు రాములు మట్టి గణపతులను తయారు చేశారు. విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక



క్రీడాకారులకు ట్రోఫీలను అందజేస్తున్న అధ్యక్ష, కార్యదర్శులు

నిజామాబాద్ నాగారం: బాలబాలికల అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలలో ప్రతిభ కనబర్చిన 30 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నరాల రత్నాకర్, రాజాగౌడ్ మంగళవారం తెలిపారు. ఈ నెల 23, 25 తేదీల్లో నిర్వహించిన అండర్ 14, 16, 18, 20 బాలబాలికల అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి 48 పాఠశాలలు పాల్గొన్నాయన్నారు. ఎంపికైన వారు అథ్లెట్లు ఈ నెల 30, 31వ తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలు, కళాశాలలకు ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీలను అందజేశారు.

అథ్లెటిక్స్‌లో ఓవరాల్ చాంపియన్‌గా బీసీ గురుకుల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాళ్లు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన పోటీల్లో డిచ్‌పల్లి మండలం ధర్మారం (బీ) గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల/కళాశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌గా నిలిచారు. అండర్–16, అండర్ –18 విభాగాల్లో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపిన ఏ.ప్రణయ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ లక్ష్మి, పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ దివ్యరాణి తెలిపారు. ఈ నెల 30, 31వ తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రణయ్ పాల్గొంటారన్నారు.

క్రీడాకారులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న నవ్యభారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్

నిజామాబాద్‌నాగారం : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని నవ్యభారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ కె సంతోష్ కుమార్, కరస్పాండెంట్ శ్రీదేవి మంగళవారం తెలిపారు. పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలకు చెందిన సీహెచ్ ఉదయ్, కార్తీక, అన్విత, అద్విత, అతుల్ పటేల్‌లు గోల్డ్ మెడల్, క్రాంతి సిల్వర్ మెడల్, సుశాంత్ బ్రాంజ్ మెడల్ సాధించారని అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటు విజయం సాధిస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాముఖ్యత ఇస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఆర్ డైరెక్టర్ లత, ప్రిన్సిపాల్ ఆంథోని, వైస్ ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిచ్‌పల్లి రైల్వే గేటు మరమ్మతు పనులు పూర్తి

డిచ్‌పల్లి: నాలుగు రోజులుగా మూసి ఉన్న డిచ్‌పల్లి రైల్వే గేటు మరమ్మతు పనులు మంగళవారం సాయంత్రం పూర్తయ్యాయి. దీంతో సాయంత్రం 6 తర్వాత సంబంధిత అధికారులు రైల్వే గేటు మీదుగా రాకపోకలను ప్రారంభించారు. నాలుగు రోజులుగా డిచ్‌పల్లి ఖిల్లా, ఘన్‌పూర్, ముల్లంగి(ఐ), దూస్‌గాం, తండాలకు వెళ్లే గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బుధవారం వినాయక చవితి పండుగ ఉండటంతో రైల్వే గేటు తెరుస్తారో లేదో అని ప్రజలు ఆందోళన చెందారు. మంగళవారం సాయంత్రం రైల్వే గేటు మీదుగా రాకపోకలు ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన

ఇందల్వాయి: విద్యుత్ ప్రమాదాల వల్ల జరిగే ఆస్తి, ప్రాణ నష్టాల నివారణకు జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు డీఈ అల్జాపూర్ శ్రీనివాస్ తెలిపారు. నల్లవెల్లిలోని ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులకు విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ పొదుపు వాడకంపై మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రమాదాలను నివారించి, విద్యుత్ పొదుపుని సూచించే కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ మాధురి, ఏఈ జ్ఞానేశ్వర్, లైన్‌మన్ నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యవర్గం ఎన్నిక



సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చాకలి పెద్ద గంగాధర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింబాద్రి, భానుచందర్‌రెడ్డి, భాస్కర్, అఖిల్‌యాదవ్, గంగారెడ్డి, గంగాధర్, సుమన్, మనోజ్, సంజీవ్, నవీన్, గంగబాపు తదితరులు పాల్గొన్నారు.

183 మందికి పదోన్నతి

నిజామాబాద్ అర్బన్: జిల్లా విద్యాశాఖలో ఎస్జీటీ నుంచి స్కూ ల్ అసిస్టెంట్‌గా 183 మంది పదోన్నతి పొందారు. ఈ మేర కు మంగళవారం సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన వారు పాఠశాలల్లో రిపోర్టు చేశారు.

'స్థానికులతో ప్రాణహాని ఉంది'

నిజామాబాద్ నాగారం: ప్రహరీ విషయంలో స్థానికుల నుంచి తనకు ప్రాణహాని ఉందని డొంకేశ్వర్ మండలం జీజీ నడ్కుడ గ్రామానికి చెందిన మాడవేడి గోదావరి ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామంలో తన ఇంటికి సంబంధించి పంచాయతీ అనుమతి ప్రకారం ప్రహరీ నిర్మించినట్లు తెలిపారు. ఐతే ప్రహరీ నిర్మాణానికి చుట్టుపక్కన ఉండే కొమరం వెంకటి అతని భార్య నాగమణి, కొమురం లక్ష్మి, మగ్గిడి అలియాస్ బుర్కా రవి, జవ్వాజి రాజేశ్వర్‌గౌడ్, జవ్వాజి శేఖర్ గౌడ్, బొంగోని రాజాగౌడ్, మగ్గిడి గంగుబాయిలు అడ్డుకుంటున్నారని వారిపై చట్టరీత్యా పోలీసులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. తనను హత్య చేస్తామని బెదిరిస్తున్నారని ఈ విషయమై నందిపేట పీఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని గోదావరి ఆరోపించారు. తనకు ప్రాణహాని ఉందని ప్రజావాణిలో కలెక్టర్, సీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సంక్షిప్తం

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం

ధర్పల్లి: మండల కేంద్ర శివారులో గుర్తుతెలియని దుండగులు మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాపర్ వైరును ఎత్తుకెళ్లిన ఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ధర్పల్లికి చెందిన భాష్యం సందీప్, తనువుల విజయ్, శ్రీనివాస్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రాల్లో మూడు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేశారు. ఉదయం పొలాల వద్దకు వెళ్లిన రైతులు ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్లను గమనించి ట్రాన్స్‌కో అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని ఎస్సై కళ్యాణి పరిశీలించారు. ట్రాన్స్‌కో ఏఈ నాగేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్యనగర్‌లో పునుగుపిల్లి కలకలం!

డొంకేశ్వర్(ఆర్మూర్): నగరంలోని ఆర్యనగర్‌లో నివాసాల మధ్యకు పునుగు పిల్లి వచ్చిందని సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్ అయింది. పునుగు పిల్లి ఓ ఇంటి గోడలో చిక్కుకోగా దానిని స్థానికులు వలతో పట్టుకున్నట్లుగా వీడియోలో కనిపించింది. దీనిపై తమకు ఎలాంటి సమాచారం లేదని స్థానిక అటవీ అధికారులు తెలిపారు.

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

నిజామాబాద్ అర్బన్: పండితులకు పదోన్నతులు కల్పించిన ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పండిత పరిషత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జమీల్లుల, రమణచారి పేర్కొన్నారు. నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం సమావేశం నిర్వహించారు. బ్యాక్ లాగ్ పోస్టులను జనరల్ కేటగిరి కింద మార్పుచేసి పదోన్నతులు కల్పించడం అభినందనీయమని అన్నారు. సమావేశంలో మహిళా అధ్యక్షులు శివనాగమణి, సతీష్ వ్యాస్, పి. శ్రీనివాస్, గంట్యాల ప్రసాద్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

గాయత్రీనగర్‌లో బంగారు గొలుసు చోరీ

ఖలీల్‌వాడి: నగరంలోని గాయత్రీనగర్‌లో రోడ్డుపై నడుచుకుంటు వెళ్తున్న అదే ప్రాంతానికి చెందిన పద్మ అనే మహిళ మెడలో నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు దొంగిలించినట్లు నాలుగో టౌన్ ఎస్సై శ్రీకాంత్ మంగళవారం తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పత్రాల్లోనే ఔషధ గుణాలు

ధర్పల్లి : అనేక పత్రాలు(ఆకులు) ఔషధ గుణాలు కలిగి ఉంటాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వినాయక చవితి పూజలో ఉపయోగించే 21 ర కాల పత్రాలపై విద్యార్థులకు వివరించారు. ప్రిన్సి పాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ కాశీరాం, శ్రీనివాస్ రెడ్డి, కుమారస్వామి, సంజీవ్ కుమార్, పద్మ, సరిత, నిహారిక, సరళ పాల్గొన్నారు.

రేపు అమరవీరుల సంస్మరణ సభ

నిజామాబాద్ సిటీ: విద్యుత్ ధరలు తగ్గించాలని చేపట్టిన చలో హైదరాబాద్‌లో జరిగిన పోరాటంలో మృతిచెందిన, గాయాలపాలైన వారిని స్మరించుకుంటూ విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభను దర్నాచౌక్ వద్ద గురువారం నిర్వహించనున్నట్లు ఐక్య వామపక్ష నాయకులు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు, ఓమయ్య, ముస్కె సుధాకర్, పెద్ది వెంకట్ రాములు, కటారి రాములు, గంగాధర్, రంజిత్, గణేశ్ పాల్గొన్నారు.